నృకేసరి మోమున కల్యాణ సిరి

శ్రీదేవి, భూదేవి సమేత లక్ష్మీనృసింహస్వామి కల్యాణోత్సవానికి హాజరైన భక్తులు

మంగళగిరి, మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మంగళగిరి శ్రీపానకాల లక్ష్మీనృసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి దివ్య కల్యాణ మహోత్సవాన్ని సోమవారం అర్ధ రాత్రి దాటాక అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేతంగా స్వామివారిని కల్యాణమూర్తులుగా అలంకరించి వేదమంత్రాల నడుమ అర్చకులు వేదికపైకి తోడ్కొని వచ్చారు. అమ్మవార్లకు పుట్టింటివారైన మంగళగిరి పద్మశాలీయ బహుత్తమ సంఘం ప్రతినిధులు పట్టువస్త్రాలను, మధుపర్కాలను అందజేశారు. తొలుత స్వామివారి ఎదురుకోలు ఉత్సవాన్ని నిర్వహించారు. ఉదయం అశ్వవాహనంపై గ్రామోత్సవం నిర్వహించారు. ప్రధాన అర్చకులు అనంత పద్మనాభాచార్యులు, మాల్యవంతం శ్రీనివాస దీక్షితులు, స్థానాచార్యులు నల్లూరి శ్రీరామచంద్ర భట్టాచార్యుల ఆధ్వర్యంలో క్రతువు శాస్త్రోక్తంగా సాగింది. ఆలయ ప్రాంగణం గోవింద.. నారసింహ నామస్మరణతో మార్మోగింది.

నృసింహస్వామి ఆలయం మూసివేత నేడు .. మంగళగిరి, న్యూస్‌టుడే: చంద్రగ్రహణం కారణంగా మంగళవారం మంగళగిరి శ్రీపానకాల లక్ష్మీనృసింహస్వామి వారి ఆలయాన్ని మూసివేస్తున్నట్లు దేవస్థానం సహాయ కమిషనర్ కోగంటి సునీల్‌కుమార్ తెలిపారు. ఉదయం 9 గంటల కల్లా ఆలయ ద్వారాలను మూసివేస్తామని ,బుధవారం ఉదయం 6 గంటలకు సంప్రోక్షణ అనంతరం భక్తులను దర్శనానికి అనుమతిస్తామన్నారు.

దొరకని స్లాట్లు.. స్కానింగ్‌కు పాట్లు..

- జీజీహెచ్‌లో ఎంఆర్‌ఐ సేవలకు నెల ఆగాల్సిందే
- రోడ్డు ప్రమాదాలు, అత్యవసరవేళ దయనీయం

ఎంఆర్‌ఐ స్కానింగ్ కోసం నిరీక్షణ..

ఈనాడు, అమరావతి

ఆరు జిల్లాలకు వైద్య ప్రదాయినిగా ఉన్న గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో ఎంఆర్‌ఐ సేవల కోసం రోగులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. పీపీపీ విధానంలో ప్రస్తుతం ఇక్కడ సేవలు అందిస్తున్నారు. ఒక్క యంత్రమే ఉండడంతో రద్దీకి అనుగుణంగా స్కానింగ్స్ చేయలేకపోతున్నారు. రోజుకు 80 నుంచి 100 వరకు ఎంఆర్‌ఐ స్కానింగ్స్ చేస్తుండగా అత్యవసర సందర్భాల్లో ఈ సంఖ్య మరింత ఎక్కువగా ఉంటోంది.

ప్రైవేటులో దోపిడీనే..

గుంటూరు జీజీహెచ్‌లో ఎంఆర్‌ఐ సేవలు ఉచితం. ఫిల్మ్ కావాలంటే రూ. 300 చొప్పున చెల్లించాలి. ఇదే సేవలు ప్రైవేటులో పొందాలంటే రూ. 7వేల నుంచి రూ. 20వేల వరకు తీసుకుంటున్నారు. సీటీస్కాన్ చేయించుకోవాలన్నా రూ. 5వేలకు మించి చెల్లించాల్సిందే. అదే జీజీహెచ్‌లో అదనపు యంత్రాలు ఏర్పాటు చేస్తే పేద రోగులకు చాలా ఉపయోగం ఉంటుంది.

● జీజీహెచ్‌లో 3 సీటీస్కాన్ యంత్రాలు ఉన్నాయి. రోగులు నిత్యం వరుస కడుతున్నారు. పీపీపీ విధానంలో మరో యంత్రం మంజూరైనట్లు అధికారవర్గాలు చెబుతుండగా కొనుగోలులో జాప్యం జరుగుతుండడం సమస్యగా మారింది.

దీర్ఘకాలిక వ్యాధులతో వస్తే..

రోజుకు 5వేల మందికి పైగా రోగులు జీజీహెచ్‌కు వైద్యసేవల కోసం వస్తుంటే ఇందులో 1,500 వరకు ఐపీ కేసులే ఉంటున్నాయి. వీరిలో రోడ్డు ప్రమాదాలు, ఇతర కారణాలతో తీవ్రంగా గాయపడి వస్తుండడం గమనార్హం. మరికొందరు దీర్ఘకాలిక వ్యాధులతో ఎంఆర్‌ఐ కోసం వస్తుండగా ఈ మేరకు స్లాట్లు ఉండడం లేదు. మరోదారి లేక నిర్వాహకులు కనీసం నెల వ్యవధి ఉండేలా స్లాట్లు కేటాయిస్తున్నారు. ఇంకో ఎంఆర్‌ఐ యంత్రం ఏర్పాటుకు అధికారులు ప్రతిపాదించగా ఇటీవల కమిటీ వేసినట్లు తెలుస్తోంది.

నరసరావుపేట సమీప గ్రామానికి చెందిన వెంకట్రావు చాలా కాలంగా తుంటివాపుతో ఇబ్బంది పడుతున్నారు. రెండు నెలల కిందట జీజీహెచ్‌కు వెళ్తే ఎంఆర్‌ఐ చేయించుకోమని వైద్యులు సూచించారు. ఆ విభాగానికి వెళ్తే స్లాట్స్ ఖాళీగా లేవని, నెల తర్వాత తేదీ ఇచ్చి పంపేశారు. ఆ రోజున వెళ్తే జాతీయ సెలవు దినమని, మరో 15 రోజుల తరవాత రమ్మన్నారు. ఎంఆర్‌ఐ సేవలు పొందడానికే నెలన్నర తిరగాల్సి వచ్చింది.

మేడికొండూరుకు చెందిన శ్రీలక్ష్మి కడుపులో నొప్పి ఎక్కువగా ఉండడంతో జీజీహెచ్ వైద్యులను సంప్రదించారు. కణితి ఉన్నట్లు అనుమానంగా ఉందని, సీటీ స్కాన్ చేయించుకోమని సూచించారు. రోజుల తరబడి తిరిగాక కానీ ఆమెకు స్కానింగ్ పూర్తికాలేదు. ఇలాంటి ఇబ్బందులు కోకొల్లలుగా ఉన్నాయి.

20 నెలల్లో రూ.400 కోట్లతో నగరాభివృద్ధి పనులు

ఆర్‌అండ్‌బీ రహదారులను సీసీరోడ్లుగా మార్చాలి ● కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

మాట్లాడుతున్న కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని, పక్కన మేయర్ రవీంద్ర, ఎమ్మెల్యేలు నసీర్, మాధవి, జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, కమిషనర్ మయూర్ అశోక్ తదితరులు

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన 20 నెలల్లో నగరాభివృద్ధికి రూ. 400 కోట్లతో పనులు చేపట్టామని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. కలెక్టరేట్‌లోని మినీ శంకరన్ హాలులో నగరంలోని అభివృద్ధి పనులపై మేయర్, ఎమ్మెల్యేలు, నగరపాలక సంస్థ అధికారులతో సోమవారం ఆయన సమీక్షించారు. పెమ్మసాని మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను పూర్తి స్థాయిలో కల్పించి నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. అభివృద్ధి పనుల నాణ్యత పర్యవేక్షణకు ప్రజలను భాగస్వాములను చేసే విధానం అమలు చేయాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా రానున్న రెండు నెలల్లో రహదారుల విస్తరణ, కాలువల నిర్మాణం పూర్తి చేయాలని, అప్పటి వరకు కొత్త పనులు ప్రారంభించవద్దన్నారు. మే నెలాఖరు లోగా కాలువల్లో పూడికతీత, రైల్వే వంతెన పనులు వేగవంతం చేయాలని, పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.

- ఇన్నర్‌రింగ్‌రోడ్డు ఫేజ్-3 ఈ ఏడాది చివరిలోగా పూర్తి చేసేలా, అమృత్ 2.0లో మంజూరైన మంచినీటి రిజర్వాయర్లు, గోరంట్ల రిజర్వాయర్ నిర్మాణం ప్రారంభానికి చర్యలు తీసుకోవాలన్నారు.

వాకర్స్ సంఘాలు ఏర్పాటు చేసి..

- పీపీపీ విధానంలో పీవీకే నాయుడు మార్కెట్, మానస సరోవరం, నల్లపాడు చెరువు అభివృద్ధికి డీపీఆర్ అందించాలని సూచించారు. ఆర్‌అండ్‌బీ నుంచి నగరపాలక సంస్థకు అప్పగించిన రహదారుల్లో ఆరు నెలలకో సీసీ రోడ్డు నిర్మించాలన్నారు.
- వాకర్స్ సంఘాలు ఏర్పాటు చేసి పార్కుల అభివృద్ధికి, బొంగరాలబీడు, బృందావన్ గార్డెన్స్, హిందూ కళాశాల కూడళ్ల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.
- వీధి కుక్కలకు వాక్సినేషన్‌తో పాటు ఏబీసీ ఆపరేషన్లకు మరో రెండు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. నార్ల ఆడిటోరియం నిర్మాణానికి టెండర్ పిలిచామన్నారు. రోడ్లపై, కాలువల్లో వ్యర్థాలు వేయకుండా చూడాలని చెప్పారు. రహదారుల విస్తరణ కోసం కూల్చివేత పనులు పూర్తి చేసి వ్యాపారులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.
- నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ ఆర్‌ఓబీ నిర్మాణం కోసం భూసేకరణకు దుకాణాల యజమానులు సహకరించాలని కోరారు.
- ఎమ్మెల్యే గళ్లా మాధవి మాట్లాడుతూ నియోజకవర్గంలో ముస్లింల ఖబరస్థాన్‌కు స్థలం కేటాయించాలని కోరారు.
- ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తిచేసేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. సమీక్షలో జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, నగర మేయర్ మయూర్ అశోక్, డిప్యూటీ మేయర్ సజీల, డీఆర్వో ఖాజావలి, అధికారులు పాల్గొన్నారు.

మెప్మాలో ఇద్దరు అధికారుల సస్పెన్షన్

ఈనాడు వరుస కథనాలకు స్పందించిన అధికారులు

పొన్నూరు, న్యూస్‌టుడే

మేరిజ్యోత్స్న, సీఎంఎం — ఉషారాణి, సీవో

గత వైకాపా పాలనలో మెప్మా విభాగంలో అవినీతి అక్రమాలకు పాల్పడటంతో.. సీటీ మిషన్ మేనేజర్ (సీఎంఎం) మేరి జ్యోత్స్న, కమ్యూనిటీ ఆర్గనైజర్(సీవో) విప్పడపు ఉషారాణిని సస్పెండ్ చేస్తూ, 27వ వార్డు ఆర్పీ షేక్ రిజ్వానా లాగిన్‌ను నిలిపివేస్తూ మెప్మా మిషన్ డైరెక్టర్ కరుణ సోమవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. వైకాపా మహిళా నేతలు, మెప్మా అధికారులు కలిసి ఏడు బినామీ గ్రూపులు ఏర్పాటు చేసి సుమారు రూ. 46 లక్షలు రుణాలు స్వాహా చేయడంతో.. పొదుపు సంఘ సభ్యులు పొన్నూరు అర్బన్ పోలీసుస్టేషన్‌లో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఆ ఫిర్యాదుపై సీఐ వీరనాయక్ విచారణ చేసి గత నెల 19న పట్టణ వైకాపా మహిళా అధ్యక్షురాలు మూకిరి అనీలకుమారి, పూర్వపు సీఎంఎం మేరి జ్యోత్స్న, సీవో విప్పడపు ఉషారాణి, 27వ వార్డు ఆర్పీ రిజ్వానా, 8వ వార్డు ఆర్పీగా పని చేసిన నిమ్మకాయల నాగసంధ్య, దళారి వెంకట సుబ్బయ్యలపై కేసు నమోదు చేశారు. ఇప్పటికే 8వ వార్డు ఆర్పీ నిమ్మకాయల నాగ సంధ్య, వెంకట సుబ్బయ్యలను పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచడంతో జడ్జి 14 రోజుల రిమాండ్ విధించారు. ఈ క్రమంలో మూకిరి అనీలకుమారి, మేరి జ్యోత్స్న, ఉషారాణి, రిజ్వానా పరారయ్యారు. ఈ విషయాన్ని సీఐ వీరనాయక్ మెప్మా ఉన్నతాధికారులకు చేరవేశారు. వెంటనే స్పందించిన ఉన్నతాధికారులు జిల్లా అధికారుల నుంచి సమాచారం తెప్పించుకుని వారిని సస్పెండ్ చేసినట్లు సమాచారం. మానుకొండ మేరి జ్యోత్స్న విజయవాడ కార్పొరేషన్ సీఎంఎంగా, విప్పడపు ఉషారాణి బాపట్ల పురపాలక సంఘంలో సీవోగా, పొన్నూరు పురపాలక సంఘంలో 27వ వార్డు ఆర్పీగా రిజ్వానా విధులు నిర్వహిస్తున్నారు. మెప్మాలో జరిగిన అవినీతి అక్రమాలపై ఇటీవల ఈనాడులో వరస కథనాలు ప్రచురితమయ్యాయి. ఈ కథనాలకు అధికారులు స్పందించి అక్రమాలకు పాల్పడిన వారిపై శాఖపరమైన చర్యలు చేపట్టారు.

పిల్లలే ప్రాణంగా బతుకుతున్నాం.. ఆవాసం కల్పించండయ్యా..

సీఎం చెప్పినా ఇల్లు అమరలేదని ఆవేదన

చిన్నారులతో కలెక్టరేట్‌కు వచ్చిన తల్లి రమాదేవి

చిన్నప్పటి నుంచి అందరిలాగే అల్లరి చేస్తూ బడికి వెళ్లిన పిల్లలు వారు. నాలుగేళ్లుగా మస్క్యులర్ డిస్ట్రోఫి వ్యాధితో బాధపడుతున్న జయకృష్ణ, సాయిరాం మంచానికే పరిమితమయ్యారు. ఆకలేసినా.. ఆనందం కలిగినా వ్యక్తం చేయలేని చిన్నారులను పేరం హరి, రమాదేవి దంపతులు కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. గత ప్రభుత్వం ఇంటి స్థలం మంజూరు చేసినా నిర్మించుకోలేని దుస్థితి. గతేడాది సీఎం చంద్రబాబును కలిసి అర్జీ అందించి సమస్య విన్నవించుకోగా టిడ్కో ఇల్లు కల్పించాలని అధికారులకు సూచించారు. అప్పట్లోనే నగరపాలక సంస్థ అధికారులు వచ్చి గతంలో ఇచ్చిన ఇంటి స్థలం పత్రాలను తీసుకుని టిడ్కో ఇల్లు ఇస్తామని చెప్పారు. ఇటీవల మీ సమస్య పరిష్కరించామని నగరపాలక సంస్థ అధికారులు నోటీసులు అంటించారని తెలిపారు. సీఎం చెప్పినందున ఇల్లు అమరుతుందని ఆశపడినా తమకు అవకాశం దొరకలేదని, పిల్లలతో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నామని తెలిపారు. అనారోగ్యంతో ఉన్న చిన్నారులను చూసి ఎవరూ ఇల్లు అద్దెకు ఇవ్వడం లేదని కన్నీటి పర్యంతమయ్యారు. చిన్నారులను చూసైనా అధికారులు స్పందించి తమకు టిడ్కో ఇల్లు ఇప్పించాలని కోరుతూ సోమవారం పీజీఆర్ఎస్‌లో అర్జీ అందించారు. జేసీ అశుతోష్ శ్రీవాస్తవ గృహనిర్మాణ, నగరపాలక సంస్థ అధికారులతో మాట్లాడి త్వరలోనే సమస్య పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.

-ఈనాడు, అమరావతి, కలెక్టరేట్ (గుంటూరు)

రంజాన్ వేళలు

ఇఫ్తార్: (మంగళవారం) సాయంత్రం: 6.21

సహరి: (బుధవారం) ఉదయం: 5.08

REMEMBRANCE

B. J. PREMA SAGAR
DOB: 26-04-1940 - DOD: 21-02-2026
With sadness we inform that our beloved father has peacefully passed onto glory on 21 February 2026. Over a career spanning more than 40 years, he served as Lecturer in English at AC college Guntur, Principal of B.S.S.B Degree College Tadikonda and AMG degree college, Chilakaluripet.

నీటి సరఫరాకు భరోసా.. మురుగుశుద్ధికి ధిలాసా..!

సమస్యలకు పరిష్కారాలు సూచించిన 'మునిసిపాలికా-2026'

ఈనాడు, అమరావతి

పుర, నగరపాలికల్లోని తాగు నీటి నాణ్యతా పరీక్షలను మానవ రహితంగా కచ్చితత్వంతో ఎలా చేయొచ్చు. పారిశుద్ధ్య నిర్వహణ, మురుగునీటి పారుదలలో సరికొత్త మార్పులు ఏవిధంగా తీసుకురావచ్చు. కత్తిరించిన చెట్ల కొమ్మలను పొడిగా మార్చి ఎరువు చేయడానికి ఉన్న అవకాశాలు.. ఇలా ఒకటా రెండా. . పుర, నగరపాలికల్లో అధికారులకు నిత్యం ఎదురయ్యే సమస్యలకు శాశ్వత పరిష్కారాలు లభించాయక్కడ. ఫిబ్రవరి 25, 26, 27 తేదీల్లో న్యూఢిల్లీలోని భారత్ మండపంలో మునిసిపాలికా-2026 పేరుతో నిర్వహించిన 18వ అంతర్జాతీయ ఎగ్జిబిషన్ అండ్ కాన్ఫరెన్స్ ఇందుకు వేదికైంది. ఈ సదస్సుకు రాష్ట్రంలో మొత్తం 12 మంది కమిషనర్లకు ఆహ్వానం అందగా. . అందులో ముగ్గురు ఐఏఎస్ స్థాయి అధికారులు పాల్గొన్నారు. వారిలో గుంటూరు కమిషనర్ మయూర్ అశోక్ కూడా హాజరయ్యారు. నగరంలో అమలు చేయడానికి అనువుగా ఉన్నవాటిని కమిషనర్ మయూర్ అశోక్ 'ఈనాడు'కు వివరించారు.

ఎక్స్‌పోలో గుంటూరు కమిషనర్ మయూర్ అశోక్

మచ్చుకు కొన్ని..

- **డిజిటల్ ట్విన్ టెక్నాలజీ:** నగర మౌలిక సదుపాయాలకు డిజిటల్ రూపం ఇచ్చి, ట్రాఫిక్, వరదలు, ఇతర సమస్యలను ముందుగానే అంచనా వేసి పరిష్కరించవచ్చు.
- **సర్క్యులర్ ఎకానమీ:** చెత్తను కేవలం సేకరించడమే కాకుండా, 100 శాతం వ్యర్థాలను తిరిగి వనరులుగా మార్చే 'క్లోజ్డ్ లూప్' వ్యవస్థను నిర్మించడం.
- **క్లైమెట్-రెసిలెంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్:** భారీ వర్షాలను తట్టుకుని, వరదలు రాకుండా నీటిని భూమిలోకి ఇంకిపోయేలా చేసే స్పాంజ్‌సిటీ వ్యూహాలు
- **డేటా ఆధారిత పాలన:** పారదర్శకతతో కూడిన సేవల్లో జాప్యం లేకుండా, రియల్ టైమ్ డేటా విశ్లేషణ ద్వారా ముందే గుర్తించి పరిష్కరించడం.

గుంటూరు నగరానికి అనువైనవి..

- **ఐఓటీ ఆధారిత స్మార్ట్ నీటి సరఫరా పర్యవేక్షణ:** నగరంలో నీటి వృథాను అరికట్టడానికి, ప్రతి ఇంటికీ సమానంగా నీటిని అందించడానికి ఐఓటీ (ఇంటర్‌నెట్ ఆఫ్ థింగ్స్) సెన్సార్లను ఏర్పాటు చేయడం. దీని ద్వారా లీకేజీలను వెంటనే గుర్తించి నివారించేలా 'స్మార్ట్ వాటర్ మేనేజ్‌మెంట్' అమలు చేయడం. తాగునీటి మట్టాలను కూర్చున్న చోటి నుంచే ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం.
- **నూరుశాతం సమగ్ర ఘన వ్యర్థాల నిర్వహణ:** భవన నిర్మాణ, కూల్చివేత వ్యర్థాల రీసైకిలింగ్ కోసం ప్రత్యేక ప్లాంటు ఏర్పాటు చేయడం. ఈ వ్యర్థాల నుంచి ఇటుకలు, పేవర్ బ్లాకులు తయారు చేసే సాంకేతికతను ప్రోత్సహించడం.
- **హరిత ప్రాంతాల అభివృద్ధి:** పర్యావరణ సమతుల్యత కోసం పార్కులు, ఎకోలాజికల్ కారిడార్లు, మినీ ఫారెస్ట్‌లను పెంచడం. 'గ్రీన్ గుంటూరు' ప్రణాళికలో భాగంగా ఖాళీ ప్రదేశాలను పచ్చదనంతో నింపి, నగర ఉష్ణోగ్రతలను తగ్గించడం.

ప్రకృతి ఆశ్రమం అక్రమాల ఆరోపణలపై..

విచారణాధికారి నియామకం

ఈనాడు - అమరావతి: కృష్ణా నది ఒడ్డున స్థలం ఆక్రమించి, ప్రకృతి ఆశ్రమం పేరుతో వివిధ భవనాలు నిర్మించారనే ఆరోపణలపై విచారణలో భాగంగా విచారణాధికారిగా ఈఎన్‌సీ అడ్మినిస్ట్రేషన్ వరప్రసాద్, ప్రజెంటింగ్ అధికారిగా సూపరింటెండింగ్ ఇంజినీర్ (హైడ్రాలజీ) చిన్నబాబును నియమిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు విచారణాధికారిగా ఉన్న శ్యామ్ ప్రసాద్, ప్రజెంటిగ్ ఆఫీసర్‌గా ఉన్న రాజరాజేశ్వరీ స్థానంలో వీరిద్దరు కొనసాగనున్నారు. ఈవిషయంలో మంతెన సత్యనారాయణరాజు, అప్పటి ఈఈ రవితోపాటు మరో ఇద్దరు అధికారులు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ప్రజెంటింగ్ అధికారి విచారణాధికారి తరపున అన్ని వివరాలు, పత్రాలు సేకరించి ఆయనకు అందించాల్సి ఉంటుంది. నిర్ణీత సమయంలోగా విచారణ నివేదిక సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

రహదారుల మరమ్మతులకు నిధులు

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: జిల్లాలోని పలు ఆర్‌అండ్‌బీ రోడ్ల ప్యాచ్‌వర్కులకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. గుంటూరు ఆర్‌అండ్‌బీ డివిజన్ పరిధిలోని 9 రహదారుల మరమ్మతులకు నిధులు మంజూరయ్యాయి. రాష్ట్ర రహదారులైన గుంటూరు- పర్చూరు రోడ్డుకు రూ. 90లక్షలు, గుంటూరు-చీరాల రోడ్డుకు రూ. 50లక్షలు, తెనాలి-మంగళగిరి రోడ్డుకు రూ. 60లక్షలు కేటాయించారు. నిడుబ్రోలు టు గోవాడ రోడ్డుకు రూ. 3.5కోట్లు, గోపాపురం టు పెదపాలెం రోడ్డుకు రూ. 4.2కోట్లు, పొన్నూరు-పందరపాడు రోడ్డుకు రూ. 50లక్షలు, తాటికొండ నుంచి (వయా కంతేరు) ఎన్‌హెచ్ 5 జాతీయ రహదారి వరకు రూ. 3కోట్లు, కొల్లిపర- దంతులూరు రోడ్డుకు రూ. 3కోట్లు కేటాయించారు.

అమరావతిలో ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ అకాడమీ

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధానిలో రైతుల భాగస్వామ్యంతో చెన్నైకు చెందిన వేదృతం గ్రూప్.. డీఏవీ (దయానంద్ ఆంగ్లో-వేదిక్) విధానంలో అమరావతిలో ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ అకాడమీని (అమరావతి రైతు విద్యాలయ) ఏర్పాటు చేయనుంది. దీని కోసం గతంలో రాజధానిలో 3 ఎకరాల భూమిని ఆ సంస్థకు కేటాయించారు. శాశ్వత భవనాల నిర్మాణం పూర్తయ్యే వరకు తుళ్లూరులో తాత్కాలికంగా ఒక భవనంలో ఈ అకాడమీ కొనసాగనుంది. దీనికి సంబంధించి మంగళవారం తుళ్లూరుకు డీఏవీ స్కూల్స్ ప్రతినిధులు రానున్నారు. అకాడమీ ఏర్పాటుపై ఉదయం 10 గంటలకు రైతులతో చర్చించి మీడియా సమావేశం నిర్వహించనున్నట్లు అమరావతి ఐకాస నాయకులు అనుమోలు బాలమురళీ కృష్ణ తెలిపారు.

సమస్య తీరదని.. ఆత్మహత్యే శరణ్యమని..

పెట్రోలుతో తడిసిన పాపయ్య చొక్కాను తొలగిస్తున్న పోలీసులు, పక్కన ఆవేదనగా భార్య ఆనందమ్మ

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే

వృద్ధాప్యంలో ఉన్న ఆయన ఇంటిని అయినవాళ్లే లాక్కున్నారు.. మండల అధికారులను ఆశ్రయిస్తే.. వారు పట్టించుకోలేదు.. నిలువ నీడ లేక.. గత్యంతరం లేని స్థితిలో ఆత్మహత్యే శరణ్యమని గుంటూరు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)కు సోమవారం వచ్చి ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు యత్నించాడు ఫిరంగిపురం మండలం 113 తాళ్లూరు గ్రామానికి చెందిన దాసరి పాపయ్య. అర్జీదారులు, పోలీసులు ఆయన్ను అడ్డుకుని కాపాడారు.

పాపయ్య మాట్లాడుతూ.. 'నా కుమారుడు చనిపోయాడు. కుమార్తెకు వివాహమైంది. పూర్వీకుల నుంచి వచ్చిన వాటాలోని స్థలంలో ఇల్లు కట్టుకున్నా. అన్న కుమార్తె లలితకుమారి నన్ను, నా భార్య ఆనందమ్మని చూసుకుంటానంది. ఆమెకు అవసరమై నా కుమార్తె నుంచి కొంత డబ్బులు ఇప్పించా. అవి తిరిగి ఇవ్వమని అడుగుతున్నందుకు మేము ఉంటున్న ఇంటిని సత్తెనపల్లిలో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకుంది. పొలం వెళ్లి వచ్చేసరికి ఇంట్లో సామగ్రి బయటపడేసింది. ఊరు, పేరు తెలియని వారిని పిలిపించి బెదిరించింది. ఇంటికి కరెంట్ తొలగించింది. సమస్యను పోలీసుల దృష్టికి తీసుకెళ్తే. . వారు కూడా ఆమె వైపునే మాట్లాడుతున్నారు. ఇల్లు లేకపోతే మేం ఎక్కడ బతకాలి. పీజీఆర్ఎస్‌కు కూడా పలుమార్లు వచ్చినా సమస్యను పట్టించుకోకపోగా.. పరిష్కరించామంటున్నారు. అందుకే చనిపోవాలని నిర్ణయించుకుని ఇక్కడకు వచ్చా'.. అని పాపయ్య కన్నీటిపర్యంతమయ్యాడు. బాధితుడితో జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, గుంటూరు ఆర్డీవో కె.శ్రీనివాసరావు మాట్లాడారు. క్షేత్రస్థాయిలో సమస్య తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పి పాపయ్యను ఆసుపత్రికి తరలించారు.

● **ఫిరంగిపురం న్యూస్‌టుడే:** పాపయ్య ఫిర్యాదు మేరకు గతేడాది డిసెంబర్‌లోనే కేసు నమోదు చేశామని ఫిరంగిపురం పోలీసులు తెలిపారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా బैंक ऑफ़ बड़ौदा
బ్యాంక్ ఆఫ్ బరోడా, లక్ష్మీపురం బ్రాంచి
డోర్ నెం.5-87-6, లక్ష్మీపురం మెయిన్ రోడ్డు, గుంటూరు-522007. ఫోన్: 0863-2272003, Email: LAKSHM@bankofbaroda.bank.in

స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క అమలులోని నిబంధనలు మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 లోని రూల్ 8 (6) & 9 (1) నిబంధనలతో చదవబడిన స్థిరాస్తి అమ్మకం కొరకు ఈ-వేలం విక్రయ ప్రకటన.

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు), తనఖాదారు(లు) మరియు హామీదారు(లు) కు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా/ఛార్జ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు తిరిగి వసూలు చేసుకొనుటకు సదరు స్థిరాస్తులను "ఎక్కడ ఏమి వున్నదో అదే" అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "ఏదైతే ఉన్నదో అదే" ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణగ్రహీత(లు)/ తనఖాదారు(లు) / హామీదారు(లు)/ సెక్యూర్డ్ అసెట్స్/లు/ బకాయిలు/ రిజర్వ్‌ధర/ ఇ-వేలం తేది సమయం, బయానా మరియు బిడ్ పెంపుదల మొత్తం వివరాలు ఈ దిగువ పేర్కొనబడినవి.

ఋణగ్రహీతలు / హామీదారులు / తనఖాదారులు పేర్లు మరియు చిరునామా	స్థిరాస్తుల వివరములు	బకాయి మొత్తము
1) శ్రీ బోడపాటి సీతారామయ్య, తండ్రి: శ్రీ బి.లక్ష్మయ్య, R/o.చిరునామా-1: డి.నెం. 2-11-14, జయంతి గురుకులం స్కూల్ దగ్గర, గురజాల మండలం, గుంటూరు జిల్లా-522415, ఆంధ్రప్రదేశ్. చిరునామా-2: ఫ్లాట్ నెం. 501, డి.నెం.276, 4వ ఫ్లోర్, జయంతి టవర్స్, 5వ లైను, జయంతి నగర్, పెదపలకలూరు గ్రామము, గుంటూరు-522009. 2) శ్రీ బోడపాటి సీతారామలక్ష్మి, తండ్రి: శ్రీ లక్ష్మయ్య, డి.నెం.2-11-14, జయంతి గురుకులం స్కూల్ దగ్గర, గురజాల మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522415.	షెడ్యూల్-ఎ: గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్-డిస్ట్రిక్ట్, గతంలో అదవిత్క్లెళ్లపాడు గ్రామ పంచాయితీ ఏరియా, ప్రస్తుతం గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, పెదపలకలూరు గ్రామం, జయంతి నగర్, 5వ లైను, డి.నెం.276 లో గల 522 1/2 చ॥ గ॥ విస్తీర్ణం (సమీప డోర్ నం. 9-211/C కలిగియున్న) లోని ఆర్‌సిసి రెసిడెన్షియల్ ఆస్తికి సంబంధించిన యావదాస్తి. దీని సరిహద్దులు: తూర్పు: రావిపాటి మోహన్ దాస్ కు చెందిన ఆస్తి-56 అ॥, దక్షిణం: 30 అ॥ వెడల్పుగల రోడ్డు-84 అ॥, పడమర: ఇతరులకు చెందిన ఆస్తి - 56 అ॥, ఉత్తరం: వంగళ చంద్రారెడ్డి మరియు కావూరి నారాయణ రావు గారి ఆస్తులు - 84 అ॥. ఈ సరిహద్దుల మధ్య గల 522 1/2 చ॥ గ॥ లేదా 436.86 చ॥ మీ॥ విస్తీర్ణం కలిగిన ఖాళీ నివాస స్థలం. షెడ్యూల్-బి: పైన పేర్కొన్న షెడ్యూల్-ఎ స్థలంలో, మొత్తం 522 1/2 చ॥ గ॥ లేదా